# శకునం

## కొలను వేంకట దుర్గాప్రసాద్



ఆవిడపేరు—అసలు పేరు ఏమో గాని—'మామ్మగారు'గా మారింది. మామ్మగారు ఆ ఇరవై వాటాల పెద్ద మేడకు అధికారిణి. రోజూ సాయంత్రం మేడమీదించి దిగుతూ...

"అమ్మో!" అంతా ఒక్కసారే కేక పెట్టారు. గబ గబా మామ్మగారి దగ్గరికి పరుగెట్టుకొచ్చారు.

"అయ్యో! ఎంతపని జరిగింది!" రాధమ్మ అంది.

"ఏమయింది......ఏమయింది??" శేషు మాంబ జనాన్ని తోసుకుంటూ వచ్చింది.

"ఏముందమ్మా!....నేను చూస్తూనేవున్నా మేడమీదించి దిగుతూవేవుంది. దిగుతూ, దిగుతూ. గభాల్న పడిపోయింది. పాపం కాలు జారింది గావును. అయినా వయసు మీరు తూలింది గదమ్మా" చూసిన అనసూయ

శేషుమాంబ క్రిందపడున్న మామ్మగార్ని లేవనెత్తింది మెల్లగా. మామ్మగారి ఒంటి మీద స్పృహలేదు.

"అయ్యో!......రక్తం!" శేషుమాంబ అరిచింది.

"నిజమే. తలమీద చాలా పెద్ద దెబ్బ తగిలిందే?...ఎవ్వరోయ్!....ఎక్కడవున్నా టించ రుంటే పట్టండి!!..... త్వరగా!.... దూది కూడాను......" అనసూయ కంగారుపడింది.

రాధమ్మ పరుగెట్టికెళ్లి టించరూ, దూది పట్టుకొచ్చింది. శేషుమాంబ అవి తీసుకొని దూదిని టించరుతో తడిపి గాయంమీద పెట్టి వో పెద్ద గుడ్డతో కట్టింది.

"అబ్బ! గాలి ఆడనీండర్రా!" చుట్టూ వున్న జనాన్ని చూసి విసుక్కొంది అనసూయ.

మూల్గింది. జనాన్ని మెల్లగా మేడమీదకి తీసుకెళ్లి, గుటో పడుకోబెట్టారు. హైమావతి విసనకర్రతో మామ్మగారికి దగ్గరగా వుండి విసర సాగింది.

మామ్మగారు మళ్లా మూల్గింది.

"మామ్మగారూ!" హైమావతి మెల్లగా పిల్చింది—"ఏమండీ". మామ్మగారు కళ్లు తెరిచి అందర్నీ చూసింది వోసారి. అమ్మలక్కలంతా మామ్మగారి మంచం చుట్టూ మూగి ఆవిడ మొహంలోకి సూటిగా చూడ సాగారు.

"అమ్మా!...నొప్పి... బాధ!" మూలిగారు మామ్మగారు.

"అలా పడుకోండి లేవకండి. అదే తగ్గి పోతుందిలెండి" హైమావతి లేస్తున్న మామ్మగార్ని మళ్ళా పడుకోబెట్టింది.

అమ్మలక్కలంతా మామ్మగారు ఎలా పడిందీ—మెట్లమీదించి ఎలా జారిందీనూ చెప్పుకోసాగారు.

"అబ్బ! చాలా పెద్ద ప్రమాదంతప్పింది. మెట్లమీదించి దొర్లుకుంటూవచ్చి...... ఈ మాత్రం దెబ్బ తగల్టం అదృష్టం గాదు టండీ? ఇంకోవాళ్లయితే....ఈ పాటికి టప్పున ఎగిరిపోయేవారు.....మామ్మగారు గాబట్టి, తట్టుకోగల్గారు" శేషుమాంబ ఆవిడ సహనశక్తిని గూర్చి పొగిడింది.

"కాలు జారిందా మామ్మగారూ?" హైమావతి అడిగింది.

"ఆఁ....అమ్మా!....క్రింద.... కమలతో అప్పు గురించి...మాట్లాడదామని బయలు దేరా....నా....నాలు మెట్లు దిగిం తర్వాత... అదోలా నీరసం వచ్చింది. అంతే....తూలా... అమ్మా!......ఏదేదో పట్టారు గాయానికి, మరీ మంట పుడుతోంది" చెయ్యిని తల దగ్గరికి పోనిచ్చింది మామ్మగారు.

"టించరేసాం లెండి. జ్వరంతో తగ్గుతుంది. ఏం ఫర్వాలేదు మామ్మగారు. తగ్గిపోతుంది... అయినా.....పాపం—ఇవాళ పొద్దున్నే ఎవరి మొహం చూసారో?" సానుభూతిగా అంది శేషుమాంబ — మామ్మగారి తలకట్టు సర్దుతూ.

"ఏమోనమ్మా!......పాడుపేడు.... అన్నం

తగ్గ లేదు మొహం పాడుగాను......" మామ్మ్గారు మూలిగింది.

అక్కడేవున్న సుశీల ఆ మాటలు వింది.

*   *   *

రాత్రి తొమ్మిదయింది.

అప్పుడే సత్యం లోపలికి అడుగుపెట్టాడు.

"ఏరా ఇప్పుడొస్తున్నావ్?" మెషీన్ మీద బొంతలు కుట్టడం ఆపి అడిగింది.

సత్యం మాట్లాడకుండా చొక్కా విప్పేసి దొడ్లో కెళ్ళి కాళ్ళు చేతులూ కడుక్కొని వచ్చాడు.

"ఎక్కడికెళ్ళావ్ ఇంత ఆలస్యమయింది" మళ్ళా అడిగింది సుశీల.

"ఎక్కడకుంది? ఉద్యోగంకోసం ఊరంతా తిరిగి తిరిగి—ఇలా పొయ్యిలో కూర్చొ వొచ్చా....ఏం ఉద్యోగమో అక్కా....నాకీ జన్మలో ఉద్యోగం దొరుకుతుందా అని పిస్తోంది" నిరాశగా చాప పరుచుకొని వెల్లకిలా పడుకున్నాడు సత్యం.

"ఎందుకలా ఇదవుతావ్? దొరక్కపోతే పోయింది..... ఇప్పుడేదో తింటున్నాంగా. బాధపడకు......" సుశీల మిషన్ మీదించి లేస్తూ అంది.

"నువ్విలా ఎంతకాలం బట్టలు కుడతావ్.. ఏమోనక్కా నాకు చాలా చికాగ్గావుంది. కుట్టవలసిన బట్టల్లేనప్పుడు పస్తులుండ డంలా?" సత్యం బాధగా అన్నాడు.

"పెద్ద పెద్ద మాటలు మాట్లాడ్డం మానేసి భోజనానికి లే" సుశీల లేచి అన్నం వడ్డించసాగింది.

"నా కాకలిగా లేదక్కా" సత్యం ఒత్తిగిలి పడుకున్నాడు.

"ఎందుకుండదూ. లే లే!" సుశీల గట్టిగా అంది. సత్యానికి లేవక తప్పిందిగాదు. వచ్చి అన్నం పళ్ళెంముందు కూర్చున్నాడు. సుశీల తనకు కూడా వడ్డించుకొంది.

సత్యం అక్క మొహం వంక చూసాడు. అబ్బ! అక్క తనకోసం ఎంత కష్టపడు తోంది. తనకేమో ఉద్యోగం దొరకదు..... చిన్నతనంలోనే ఏనాటి బాధలు? అమ్మా నాన్నా ఉంటే ఈ పాట్లుండేవికావుగదా. సత్యం ఆలోచిస్తున్నాడు.

"అన్నం తినవేం?" మళ్ళీ అడిగింది.

సత్యం గబ గబా అన్నం ముగించేసాడు మళ్ళా చాపమీద వెల్లకిలా పడుకున్నాడు. 'అక్క తనకోసమే పెళ్ళి ప్రసక్తి మానుకుందా' సత్యం ఆలోచించసాగాడు.

పళ్ళాలు కడిగేసి వచ్చింది సుశీల. మళ్ళీ బట్టలు కుట్టడం ప్రారంభించింది.

"ఏమిటక్కా! పని ఎక్కువగా ఉన్నట్టుందే?" అడిగాడు సత్యం.

"పండగ దగ్గర కొచ్చిందిగదూ! అందుకని ఇవాళ చాలా బట్టలొచ్చాయి. ఆవీధిలో వాళ్ళందరూ మనకే ఇచ్చారు బట్టలు. అంద రికీ త్వరగా ఇవ్వాలి మరి" కుడుతూనే అంది.

"కొన్నిటికి గుండీలు కుట్టాలి, కుడతావా?" అడిగింది సుశీల.

సత్యం గభాల్న లేచాడు. "ఇవ్వక్కా కుడతాను!" సత్యం మొహంలో అక్కకి సాయం చేయాలనే ఆతృత కనపడుతోంది. సుశీల కొన్ని గౌనులు, జాకెట్లూ ఇచ్చింది. సత్యం గుండీలు కుట్టడం మొదలెట్టాడు.

"మామ్మగారు మెట్లమీంచి పడి పోయింది తెల్సా?" సుశీల అడిగింది సత్యం వంక చూస్తూ.

"పడిపోయిందా? ఎప్పుడక్కా??" గుండీలు కుట్టడం మానేసి అడిగాడు సత్యం.

"ఇవాళ సాయంత్రం. చాలా పెద్ద దెబ్బ తగిలింది" ఒక్కసారి మామ్మగారు సుశీల మదిలో మెదిలింది.

"పాపం!" అంటూ తన పనిలో మునిగి పోయాడు సత్యం.

ఆ క్షణం సత్యం వంక చూసింది సుశీల. కళ్ళనిండా నీళ్ళు నిండాయి సుశీలకి. సత్యంది పెద్ద మొహమా? సత్యం ఇచ్చినాడా?" సుశీల బాధపడింది.

"రేపట్నుంచి నువ్వు పొద్దున్నే లేవద్దు. ఎనిమిది ఎనిమిదిన్నరకు లే." హఠాత్తుగా అంది సుశీల.

"ఏం అక్కా!" సుశీలవంక ఆశ్చర్యంగా చూసాడు.

"అంతే! నే చెప్పినట్టు చెయ్" ఎక్కువ మాట్లాడలేదు సుశీల.

సత్యం ఆశ్చర్యంగా, మౌనంగా ఉండి పోయాడు.

కాలం కొద్దిగా జరిగింది.

మామ్మగారు పూర్తిగా కోలుకుంది. గాయం పూర్తిగా మానిపోయింది. ఒంట్లో నీరసం అదీ రాకుండా గట్టి బాసిక్కూడా కూడా పుచ్చుకొంది.

ఆరోజు ఫస్టు తారీకు. అద్దెలు వసూలు చేసేరోజు. మామ్మగారు మెట్లమీంచి మెల్లగా వస్తూ దిగింది.

మామ్మగారంటే ఆ లోగిలిలో అందరికీ భయం. పదార్రతం పడుదు తిరిగినా 'అయితే' నా ఇంట్లో ఒక్క క్షణం కూడా ఉండ టానికి వీల్లేదు' అనేస్తుంది. మరోచోట ఇల్లు దొరకడం ఆ పట్నంలో ఆతి కష్టం. అద్దె ఫస్టు తారీకు ఉదయం పది గంటల కిచ్చేయాలి. అది ఆవిడ రూలు.

సుశీల అప్పుడే బియ్యం కడిగి పొయ్యి మీద వేసింది. మామ్మగారు శివమారింట ఇంట్లోనూ, జనమూడవ ఇంట్లోనూ అద్దె వసూలుచేసి సుశీల దగ్గరకొచ్చి ఆగింది.

"సాయంత్రం ఇస్తా మామ్మగారూ! ఇంకా జీతం తీసుకోలా!" కనుల పెనుగుడన్నాడు.

మామ్మగారు కెకలేసింది. ఆ కేకలు లోగిలిలో ప్రతిధ్వనిస్తున్నాయి.

సుశీల వింటూనే ఉంది. సత్యం ముడ్డ్నా నిద్ర పోతున్నాడు. "ఇప్పుడు మామ్మగారు ఎలాగు ఇక్కడ కొస్తుంది. ఇప్పుడేం జవాబు చెప్పాలి?" ఆలోచిస్తోంది సుశీల.

అయిదు నిముషాలకల్లా మామ్మగారు సుశీల గదిలో ప్రత్యక్షమయింది చిర్రు బుర్రులాడుతూ.

"ఏం పిల్లా అద్దె?" మామ్మగారి కోపం తగ్గలేదు.

"రెండ్రోజులాగితే ఇస్తానండీ" ధైర్యంగా అంది సుశీల.

"తర్వాతయితే ఇస్తావా?..... అదేం కుదర దమ్మాయ్. పోయిన్నెలా ఇలాగే అన్నావ్? మా మానవరాలికి పది గౌనులు కుట్టి డబ్బులు మినాయించుకున్నావ్" మామ్మగారు గట్టిగా అంది. అది ఆవిడ మామూలు కంఠం.

"లేదు మామ్మగారూ! ఎల్లుండి తప్ప కుండా ఇస్తాను" సుశీల హామీ ఇచ్చింది—మూలగావున్న కొన్ని బట్టలకేసిచూస్తూ.

"ఇదంతా నా కర్మ! కొంపలో అంతా

౼సి రకం జేరారు. ఒక్కళ్ళ్లా అద్దె సరిగా స్తున్న పాపాన పోవడంలేదు'' తల పట్టు ంది మామ్మగారు.

సత్యానికి అప్పుడే మెలుకువొచ్చింది. సగ్గా మామ్మగారుకనబడింది. కళ్ళు లువుకొని చూసాడు. సత్యం—మామ్మ ర్నే! అదేసమయంలో మామ్మగారుకూడా హాసింది సత్యాన్ని.

"ఏం నాయనా? నీకెక్కడా ఉద్యోగం ొరకలా?........ ఇలా ఎంతకాలం బలా ూరుగా తిరుగుతావ్?..... చూడు నీకోసం ి పిల్లఎంత కష్టపడుతోందో?.. పెళ్లి

# శకునం

పెడాకులు లేకుండా ఉంది. ఉద్యోగం నీకింత వరకు దొరకలా?..... అవ్వ నీలన్నాయం పాడుగానూ..... అంతానటన.... చేతగా బోతేసరి.ఉద్యోగం దొరకలేదనడానికి''మామ్మ గారు కోపాన్నంతాంసత్యంమీద వెళ్లగక్కింది.

సత్యం అలా నోరు తెరచుకొని వుండి పోయాడు. సుశీలకు ఎక్కడ్లేని కోపం వచ్చింది మామ్మగారిమీద. కానీ ఏం చెయ్యలేక, వూరుకుంది.

సత్యం మొహం కప్పుకొని ఏడ్చాడు.

## ప్రేమాయణం (మూడు ముక్కల్లో)




సుశీల సత్యం దగ్గరికివచ్చి తలనిమిరింది. "ఛ!..... వూర్కోరా..... ఆవిడమాటలతో బాధపడ్తారా? ... ఆవిడ స్వభావం తెల్సు గదా?......'' ఓదార్చింది సుశీల.

"రోజు ఉద్యోగంకోసం తిరుగుతూనే వున్నా కానీ ఉద్యోగం దొరసకడం లేదు. అదినాకర్మ! నేనేంజెయ్యనక్కా?" ఏడ్చాడు సత్యం.

సుశీల కళ్లనీళ్లు తుడుచుకుంది.

సత్యం మంచంమీదించి లేచాడు.వంతొమ్మి దేళ్ల సత్యం సిగ్గుపడ్డాడు ఏడ్చినందుకు. వెళ్లిమొహం కడుక్కున్నాడు.

ఇంతలో సత్యం స్నేహితుడు భగవాన్ పరుగెట్టుకొచ్చాడు. "రేయ్! తొరగా బయు ల్దేరు. నీకు ఉద్యోగం ఇప్పిస్తారుమానాన్న" అన్నాడు ఆయాసంగా.

"నిజంగానా?"కళ్లు ఆనందంగా మెరి శాయిసత్యానికి.

"నిజమే,నీఎస్సెల్సీ రిజిస్టర్ అదీ ఫ్రటో! అప్లికేషన్ఒకటిరాయి. త్వరగా" తొందర పెట్టాడు భగవాన్.

"అక్కా: ఓఅర్ధణా ఉంటే ఇవ్వు. తెల్ల కాయితంకొనాలి." సత్యం అడిగాడుసుశీలని.

సుశీల అర్ధణాఇచ్చింది. సత్యంఅర్ధణా ఎస్సెల్సీరిజిష్టరూ తీసుకొని బయలు దేరాడు భగవాన్తో.

సుశీల వెళుతున్న సత్యంవంక చూస్తూ, నిలబడి పోయింది.

మధ్యాహ్నం ఒంటి గంటయింది

సత్యం గబగబా ఇంట్లోకివచ్చాడు. సుశీల గోమ కుట్టడం ఆపి సత్యంవంక చూసింది. "నాకు ఉద్యోగం దొరికిందక్కా!"సంతోషంగా షంగా అన్నాడు. తొడుక్కున్న చొక్కా విప్పేసి కాళ్లుచేతులు కడుక్కున్నాడు.

సుశీల భోజనం వడ్డించింది.

సంతోషం సత్యం మొహంనిండా నిండు టగా పట్టింది. వచ్చి పళ్లెంముందు కూర్చు న్నాడు సత్యం.

"జీతమెంత?" సుశీల అడిగింది.

"ఇంకా చెప్పలేదక్కా! సాయంత్రం చెపుతారేమో. పొద్దున్న భగవాన్నాన్న గారు తీసుకెళ్లి చేర్పించారు. మా మేనేజర్ చాలా మంచివాడక్కా. నేను ఈ పూట చేసినపనిచూసి మెచ్చుకున్నాడు. నాకు

శిక్కుల్లో తొంబై ఒకా టెమార్కులు రావడం చూసి ఆశ్చర్యపోయాడు......" సత్యం చెప్పుకుపోతున్నాడు. సుశీల వింటూ కూర్చుండి పోయింది.

"అసలు నాకుద్యోగం ఎందుకు దొరికిందో తెల్సా అక్కా? ఇవాళ పొద్దున్న మామ్మగారి మొహం చూసాను. అందుకే దొరికింది." సత్యం అన్నమాటలు విని సుశీల ఆశ్చర్య పోయింది.

సత్యం భోజనం ముగించాడు.

"ఇహ నేవెళ్తానక్కా..... సాయంత్రం ఆరింటికల్లా వచ్చేస్తాను. సాయంత్రం జీతం సంగతి చెప్తారుకదక్కా... యాభై ఇచ్చినా చాలు ఏం అక్కా?" అడిగాడు సత్యం.

సుశీల మాట్లాడలేదు.

సత్యం ఐదున్నరకి మానేజర్ గదిలోకి వెళ్లాడు—ఆయన పిలవగా. మానేజర్ సత్యానికి ఓ లెటరిచ్చాడు. సత్యం దాన్ని విప్పదీసి చదివాడు. అది ఎప్పాయింట్ మెంటు ఆర్డర్! జీతం వంద!! సంతోషంతో నోటమాటరాలేదు సత్యానికి.

"థాంక్యూ..... థాంక్యూసర్!" వణుకుతూ అన్నాడు సత్యం. ఆనందాన్ని చూసి మానేజర్ నవ్వుకున్నాడు.

సత్యం కాసేపటికి ఆఫీసులోంచి బయట పడ్డాడు. గట్టిగా గాలిపీల్చాడు. ఈనాడు తనూ ఒక ఉద్యోగం సంపాయించ గల్గాడు. ఇక హాయిగా ఉండొచ్చు.

సత్యం సంతోషంగా ప్లాట్‌ఫారం మీద నడుస్తూ హఠాత్తుగా ఒకచోట ఆగాడు. అవతలవైపున మామ్మగారు దుకాణంతో ఏవో పళ్లు కొంటూ కనిపించింది. సత్యం మనస్సు ఒక్కసారిగా కృతజ్ఞతతో నిండి పోయింది. నాకు ఉద్యోగం దొరికింది మామ్మగారూ!....... మీదయవల్లే అని చెప్పాలనిపించింది.

మామ్మగారు పళ్లుకొని అప్పుడేరిక్షా ఎక్కింది. సత్యం తొందరగా రోడ్డుకడ్డంగా పరుగెట్టాడు ఆమెను కలుసుకోవాలని.

మరుక్షణం రోడ్డుమీద జనం "అమ్మో!!" అని ఒక్కసారిగా అరిచారు.

లారీ ఒక్క కుదుపుతో ఆగింది— సత్యాన్ని తిన్న తర్వాత. ●

